


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 30 మే 2025 - పేజీలు 8


బ్రాండెడ్‌కు ఏమాత్రం తీసిపోని నకిలీ సిగరెట్ల వ్యాపారం గుంటూరు జిల్లాలో జోరుగా సాగుతుంది. ఇటీవల ఒక వ్యాపారిపై గుంటూరులో విజిలెన్స్ అండ్ ఏన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి దాదాపు రూ.1.50 కోట్ల విలువచేసే నకిలీ సిగరెట్లు పట్టుకోవటం విశేషం. ఒక్క వ్యక్తి కోటికి పైగా విలువచేసే నకిలీ సిగరెట్లు అమ్ముతున్నాడంటే పరిస్థితి ఎలా ఉందో అవగతం చేసుకోవచ్చు. ఇలా నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్న వ్యాపారులు గుంటూరు జిల్లాలో కోకోల్లలుగా ఉన్నట్లు తెలుస్తోంది.గత కొన్ని సంవత్సరాల నుండి గుంటూరు జిల్లాలో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒకప్పుడు పట్టణాల్లోనే ఇలాంటి వ్యాపారం సాగేది. నేడు నకిలీ సిగరెట్లు వికరించే వ్యాపారులు తమ కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేశారు. ప్రాణాంతకమైన ఈ నకిలీ సిగరెట్లు గ్రామాల్లో కూడా దర్శనమిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ సిగరెట్ల వ్యాపారం జోరుగా సాగుతున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు కొరియర్లు, పార్శిళ్ల మాటున అక్రమ రవాణను గుట్టు చప్పుడు కాకుండా బీహార్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్. రాజస్థాన్, మహారాష్ట్ర, తెలంగాణ , మయన్మార్ ప్రాంతాల్లో నకిలీ సిగరెట్లు పోసుకుంటున్నాయి. అక్కడ తయారైన సిగరెట్లు గుంటూరు జిల్లాలో జోరుగా అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల సరిహద్దులు దాటి సిగరెట్లు గుంటూరు, పల్నాడు, కృష్ణాజిల్లాలోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. బ్రాండెడ్ ముసుగులో ఫేక్ సిగరెట్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పైన పేర్కొన్న రాష్ట్రాల్లో అచ్చం బ్రాండెడ్ సిగరెట్లకు ఏమాత్రం తీసిపోని విధంగా నకిలీ సిగరెట్లు చుట్టేస్తున్నారు. తక్కువ ధరకు విక్రయిస్తుండటంతో వినియోగదారులు కూడా అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏడాదికి ఏకంగారూ.100.కోట్ల విలువైన నకిలీ సిగరెట్ల వ్యాపారం సాగుతున్నట్లు సమాచారం..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## పొగరాయుళ్లకు

# నకిలీ సిగరెట్ల సెగ..!!

- అసలుని పోలినట్లే నకిలీ సిగరెట్ల ప్యాకింగ్
- గుంటూరు జిల్లాలో జోరుగా నకిలీ సిగరెట్ల వ్యాపారం
- ఇటీవల ఒక వ్యాపారి వద్ద రూ.1.50 కోట్ల విలువచేసే నకిలీ సిగరెట్లు పట్టివేత
- కొరియర్, పార్సిల్స్, భారీ లారీల్లో సిగరెట్ల రవాణా
- లోపించిన పోలీసుల నిఘా

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా నకిలీ సిగరెట్లు హల్‌చల్ చేస్తున్నాయి. కొందరు వ్యాపారులు నకిలీ సిగరెట్లను జిల్లాకు తెచ్చి జోరుగా వ్యాపారం చేస్తున్నారు.కోల్‌కతా లైన్ కేంద్రంగా ఢిల్లీ, బిహార్, రాయ్‌పూర్ నుంచి ఖరీదైన సిగరెట్ స్థానంలో నకిలీ రంగ ప్రవేశం చేస్తోంది. ఇటీవల విశాఖ రైల్వే స్టేషన్‌లో బండిల్స్ కొద్దీ దొరికిన ఫేక్ సిగరెట్ బండిల్స్ ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇక్కడి నుంచి నకిలీ సిగరెట్లు గుంటూరు కూడా తరలివస్తున్నట్లు సమాచారం. బ్రాండెడ్‌కు దగ్గరగా ఉంటూ ధూమపాన ప్రియులను తక్కువ ధరలతో ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇండియన్ టొబాకో కంపెనీ(ఐటీసీ) ద్వారా మాత్రమే నాణ్యమైన పొగాకుని కొనుగోలు చేసి బ్రాండెడ్ కంపెనీలు సిగరెట్స్‌ని తయారు చేస్తుంటాయి. గతంలో ఐటీసీ గుర్తింపు పొందిన కంపెనీల సిగరెట్స్ మాత్రమే మార్కెట్లో దర్శనమిచ్చేవి. కేంద్రం విధించిన పన్ను భారంతో బ్రాండెడ్ సిగరెట్స్ ఖరీదైపోవడంతో నకిలీ సిగరెట్లు ఇప్పుడు హల్‌చల్ చేస్తున్నాయి. ఒకప్పుడు గుంటూరు కే పరిమితమైన ఈ నకిలీ సిగరెట్ల వ్యాపారం నేడు జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో కూడా వ్యాపించి ప్రజా ఆరోగ్యానికి పెద్ద ఎత్తున గండీ కొడుతున్నాయి.

**నకిలీ సిగరెట్ తయారీ ఇలా?**

బ్రాండెడ్ కంపెనీలు వాడే పొగాకులో నాసిరకం పొగాకుని అతి తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేసుకుంటారు. పొగాకుతో పాటు రంపపు పొట్టుని కూడా కలిపేసి చవగ్గా సిగరెట్స్ తయారు చేసేసి.. వాటిని మార్కెట్‌లోని బ్రాండెడ్ సిగరెట్స్ ప్యాకెట్స్

మిగతా 3వ పేజీలో







# ఎన్‌హెచ్ 544డి సర్వే త్వరగా పూర్తి చేయాలి

## వినుకొండ నుండి గుంటూరు వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక పత్రిక సూర్య బ్యూరో**

జాతీయ రహదారి ఎన్ హెచ్ 544డి వినుకొండ నుంచి గుంటూరు వరకు నాలుగు లైన్ల రహదారి కొనసాగింపులో జిల్లా పరిధిలోని రహదారి విస్తరణ ప్రాంతంలో జాయింట్ మెజర్మెంట్ సర్వేను వెంటనే ప్రారంభించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఎన్ హెచ్ 544డి గుంటూరు వరకు కొనసాగింపు పనులపై జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ జాతీయ రహదారి ఎన్ హెచ్ 544డి గుంటూరు వరకు నాలుగు లైన్ల రహదారిగా కొనసాగింపుకు సంబంధించి 18 కిలోమీటర్లు జిల్లా పరిధిలోని మేడికొండూరు, ఫిరంగిపురం మండలాలలో ఉందన్నారు. రహదారి విస్తరణ సంబంధించి ఇప్పటికే భూసేకరణ నోటిఫికేషన్ జారీ

మిగతా 3వ పేజీలో

# యువత ఉపాధికి కీలక అడుగు

## ఏఎన్‌యూలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎం.ఎస్.ఎమ్.ఈ. నైపుణ్య కేంద్రం ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ఆయన ప్రయత్నానికి సానుకూలత లభించింది. యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఐ.టి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యానికి అనుగుణంగా రాజధాని ప్రాంతంలో నైపుణ్య కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. దేశ వ్యాప్తంగా ఎం.ఎస్.ఎం.ఈ రంగంలోనే ఎక్కువ ఉద్యోగాలు వస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో

మిగతా 3వ పేజీలో

# జిల్లాలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ అడుగులు

## జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ( డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాకు సంబంధించి చర్చించిన అంశాలపై జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ జిల్లాలో ఎమ్ఎస్ఎంఈ క్లస్టర్లు ఏర్పాటుకు అనుకూలమైన భూములను పరిశ్రమల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే గుర్తించాలన్నారు. సింగిల్ డెస్క్ లో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సంబంధిత శాఖలు సక్రమంగా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయంలొ సక్రమంగా పరిష్కరించాలన్నారు. సింగిల్ డెస్క్ ద్వారా వచ్చిన 49 దరఖాస్తులకు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి 34 దరఖాస్తులను మంజూరు చేస్తూ , 14 దరఖాస్తులను పెండింగ్ లో వుంచి , ఒక దరఖాస్తును తిరస్కరించడం జరిగింది. జిల్లాలో 18 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ, రీయింబ ర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సిడీ, రీయింబ ర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సిడీ , రీయింబర్స్మెంట్ ఆఫ్ సేల్స్ టాక్స్ సబ్సిడీ , రీయింబర్స్మెంట్ ఆఫ్ క్వాలిటి సర్టిఫికేషన్ , క్లీనర్ ప్రొడక్షన్ కు సంబంధించి రూ. 55,68,580/- లు మంజూరు చేస్తూ సమావేశంలో ఇన్ చార్జ్ జిల్లా కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఆమోదించారు. అదే విధంగా 36 సబ్సిడీ క్లైమ్స్ ను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగింది. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరక్టర్ వందనం, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ బీ హెచ్ మనోరమ, డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కే.రాంబాబు, కార్మిక శాఖ సహాయక కమిషనరు కృష్ణవేణి, బిఎం ఏ పి ఎస్ ఎఫ్ సి కే.అనిత, జెడ్ ఎం ఏపిఐఐసి డా.ఎం.ఎల్.నరసింహారావు , డిపిఓ సాయి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్ డి ఓ కే. శ్రీనివాస రావు, ఎస్ఎస్సీఐ రీజినల్ హెడ్ జి.పరిమళ , ఎఫ్ ఏ పీ ఎస్ఐఏ కో ఆర్డినేటర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కడప జిల్లా టిడిపి అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** కడప నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి దంపతుల్ని గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మొక్కను బహుకరించి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి దంపతు లకు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.





# పొగరాయుళ్లకు నకిలీ సిగరెట్ల సెగ..!

(మొదటి పేజీ తరువాయి)

మాదిరిగా సిద్ధం చేసేస్తున్నారు. ఆ ప్యాకెట్స్‌పై ఎక్కడ తయారవుతున్నాయి.? వాటి కంపెనీ ఏమిటి.? అనే వివరాలు మాత్రం కనిపించవు. కొందరు తెలివిగా.. బ్రాండెడ్ ప్యాకెట్స్‌పై ఉన్న టోల్‌ఫ్రీ నంబర్లనే ముద్రించి విక్రయిస్తున్నారు.

**ఎలా వచ్చేస్తున్నాయ్..?**

గతంలో బంగ్లాదేశ్, నేపాల్ నుంచి నకిలీ సిగరెట్లు వచ్చేవి. ఇప్పుడు దేశంలోని వివిధ ప్రాంతాల్లో వీటిని తయారు చేసేస్తున్నారు. ఢిల్లీ, బిహార్, సూరత్, రాయ్‌పూర్, చండీగఢ్, కోల్‌కతా వంటి నగరాల్లో అసలు బ్రాండ్లను పోలిన సిగరెట్లు తయారవుతున్నాయి. వీటిని కోల్‌కతా కేంద్రంగా వివిధ మార్గాల్లో రవాణా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోకి మాత్రం రైలు మార్గంలోనే ఎక్కువగా రవాణా చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇటీవల విశాఖ డివిజన్ రాష్ట్ర పన్నుల శాఖ అధికారులు రూ. లక్షల విలువ చేసే నకిలీ సిగరెట్లను పట్టుకున్నారు. వాటిని ఎవరు ఆర్డర్ చేశారన్నది మాత్రం ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఎవరి ద్వారా ఈ సిగరెట్లు పొరుగు రాష్ట్రాల సరిహద్దులు దాటి కోస్తాలోని అన్ని జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయో తెలిసి కూడా పోలీసులు బయటపెట్టడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.

**నకిలీ పొగ.. ప్రాణాంతకం**

సాధారణంగా బ్రాండెడ్ సిగరెట్లు తాగితేనే క్యాన్సర్, గుండెజబ్బులు, నరాల బలహీనతలు, ఊపిరితిత్తుల వ్యాధులు సంక్రమిస్తుంటాయి. అలాంటిది నకిలీ సిగరెట్లు తాగడం వల్ల.. ఈ వ్యాధులు వేగంగా శరీరాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సిగరెట్స్ తయారైన ఆరు నెలల్లోపే వినియోగించాలి. ఆ తర్వాత అందులో ఫంగస్ చేరి.. మనిషి ఆయువుని తీసేస్తుందని.. సిగరెట్లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. కొంతమంది కొరియర్లు, భారీ వాహనాల్లో నకిలీ సిగరెట్లను రవాణా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం కొరియర్ సంస్థలు పార్శిల్ పంపే వారి వివరాలు, అందులో ఏ వస్తువు ఉందో తెలుసుకోవాలి. అయితే కొన్ని కొరియర్ సంస్థలు నిబంధనలను గాలికి వదిలేయడంతో ఫేక్ సిగరెట్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రవేశిస్తున్నాయి. ఇక్కడినుంచి కొంతమంది వ్యాపారులు వేరే జిల్లాలకు ఈ సిగరెట్లు తరలించి వ్యాపారం చేసుకుంటున్నారు . తెల్లవారుజామున శివారు ప్రాంతాల్లోకి సరుకును తీసుకొస్తారు. అక్కడ నుంచి రిటైలర్లు, డీలర్లు ఆటోల్లో దుకాణాలకు తరలించుకుంటారు. పట్టుబడితే కీలక నిందితుల పేరు బయటకు పొక్కకుండా మిన్నకుండటంతో సూత్రధారులను పట్టుకోవడం కష్టతరంగా మారింది. ఇటీవల గుంటూరులో ఒక లారీ సిగరెట్ సరుకుని విజిలెన్స్ అధికారులు చాకచక్యంగా పట్టుకుని గోడౌన్ యజమాని, సిగరెట్ల లారీ తెప్పించిన వారిని పట్టుకున్నారు. వారిని పూర్తిగా విచారిస్తే ఈ నకిలీ సిగరెట్లు ను గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఘనులు మరికొంతమంది బయటపడే అవకాశం ఉంది. పోలీసులు ఈ ఒక్క ఆధారంతో లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉంది. కీలక నిందితులను పట్టుకోకపోవడం వల్లే ఈ దందా దర్జాగా సాగిపోతున్నట్లు తెలుస్తోంది. గతంలో విజయవాడ శివార్లలోని అజిత్‌సింగ్ నగర్, అంబాపురం, ముస్తాబాద, గన్నవరంలో కొరియర్ సంస్థలకు సంబంధించిన గోడౌన్లలో జీఎస్టీ అధికారులు తనిఖీ చేశారు. కోట్ల రూపాయల విలువైన నకిలీ సిగరెట్లు, ఖైనీ ప్యాకెట్లను సీజ్ చేశారు. భారీ ఎత్తున నకిలీ సిగరెట్ల వ్యాపారం జరుగుతోందంటే ఇందులో చాలా మందికి ఇందులో చాలామంది వాటాలు ఉన్నారనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఎంతో మంది కలిసి ఈ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. ఎక్కడో చిన్న ముఠాని పట్టుకుని ప్రచారం చేసుకుంటున్నాము. కానీ దీనికి చెయ్యాల్సింది చాలా ఉంది. చెక్?పోస్టుల దగ్గర వాహనాల్లో లోడ్ ఏది వెళ్తుందో అనేది తెలుసుకునే విధంగా నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. సిగరెట్ల అక్రమ రవాణాను నిలువరించేందుకు పోలీసులు, జీఎస్టీ అధికారులు జి అప్పుడప్పుడు ప్రయత్నిస్తున్నా ఎలాంటి ఉపయోగం లేదు. సీజీఎస్టీ, కస్టమ్స్ అధికారులు సరుకు పట్టుకున్నప్పుడు చేసే హడావుడి కేసు దర్యాప్తులో చూపించటం లేదు. డ్రైవర్లను, కమీషన్ ఏజెంట్లను మాత్రమే అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అసలు మాఫియా వెనకున్న కీలక నిందితులను పట్టుకోకపోవడం వల్లే దర్జాగా దందా సాగుతోందన్న ఆరోపణలున్నాయి. నకిలీ సిగరెట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వ్యక్తులతో పాటు. కోట్లాది రూపాయల విలువచేసే వాటిని తయారు చేస్తున్న కంపెనీలపై గట్టిగా మెగా పెట్టి పట్టుకోవాల్సిన బాధ్యత పోలీసులు, ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ, విజిలెన్స్ అధికారులపై ఎంతో ఉంది.

# ఎన్‌హెచ్ 544డి సర్వే త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశామని, దీనిపై వచ్చిన రెండు అభ్యంతరాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు పక్కకు తరలించడానికి విద్యుత్ శాఖ అధికారులతోను, పైపులైన్లు, కాలువలకు సంబంధించి ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎస్టిమేషన్లు తయారు చేయించాలన్నారు. అదేవిధంగా రహదారి విస్తరణ వల్ల నిర్మాణాలు కోల్పోతున్న వారికి అందించాల్సిన నష్టపరిహారం పైన ఆర్ అండ్ బి అధికారులతో ఎస్టిమేషన్లు సిద్ధం చేయించాలన్నారు. రెవిన్యూ అధికారులు సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకొని జాయింట్ మెజర్మెంట్ సర్వే ద్వారా సోమవారం నుంచి ఎస్టిమేషన్ సిద్ధం చేసే పనులను ప్రారంభించి నిర్ధేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి, జాతీయ రహదారుల పిడి పార్వతీశం, ఆర్డీవో కె.శ్రీనివాస రావు, ఫిరంగిపురం, మేడికొండూరు తహశీల్దార్లు ప్రసాదరావు, హరిబాబు, కలక్టరేట్ జి–సెక్షన్ సూపరిం టెండెంట్ శిరీష పాల్గొన్నారు.

# యువత ఉపాధికి కీలక అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఎం.ఎస్.ఎం.ఈ నైపుణ్య కేంద్రాన్ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఏ.ఎన్.యూ.కి ఒక స్పోక్ హబ్ ను మంజూరు చేశారు. నైపుణ్య కేంద్రానికి అనుసంధానంగా ఈ హబ్ ఏర్పాటు కానుంది. ఈ నైపుణ్య మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) కేంద్రంలో ఏ.ఎన్.యూ లో ఇంజినీరింగ్, నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. దూరవిద్యా కేంద్రంలోని ఉత్తరం వైపు ఉన్న మూడు అంతస్తుల్లో నైపుణ్య కేంద్రాన్ని నెల కొల్పనున్నారు. సుమారు 30 వేల అడుగుల స్థలాన్ని ఇచ్చేందుకు నాగార్జున యూనివర్సిటీ అధికారులు అంగీకరించారు. 35 ఏళ్లపాటు అద్దె ప్రాతిపదికన ఈ స్థలాన్ని కేటాయించారు. మొత్తం 20 టెక్నా సైన్స్, ఎంబీఏ చదివే విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. పరిశ్రమలకు కావాల్సినట్లు ఉద్యోగాలు సాధించేలా శిక్షణ రూపకల్పన చేస్తున్నారు.

**యువతకు సమగ్ర శిక్షణ**

యంత్రాల వినియోగం, వ్యాపారం, మార్కెట్, ముడి సరకును ఎలా కొనుగోలు చేయాలి? తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. మరింత ప్రోత్సహించేందుకు వారికి కావాల్సిన మానవ వనరులు అందించేందుకు ఏ.ఎన్.యు లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి సమాచారం ఇచ్చింద దీనిపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా రాష్ట్రంలో వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో ఆదివారం కూడా రేషన్ షాపులు ఓపెన్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజల ఇబ్బందులు, బియ్యం స్మగ్లింగ్ నివారణకే ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి నాదెండ్ల చెప్పారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ల కోసం ఎదురుచూసే విధానానికి స్వస్తి పలికామన్నారు ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లోనూ రేషన్ షాపులు తెరిచే ఉంటాయి.

- వృద్ధులు, ఏపీలో ఆదివారం కూడా రేషన్ షాపులు ఓపెన్
- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ
- ప్రజల ఇబ్బందులు, బియ్యం స్మగ్లింగ్ నివారణకే ఈ నిర్ణయమన్న మంత్రి నాదెండ్ల
- పనులు మానుకుని రేషన్ వ్యాన్ల కోసం ఎదురుచూసే విధానానికి స్వస్తి
- ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లోనూ రేషన్ షాపులు తెరిచే ఉంటాయ- వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్ల వద్దకే సరుకులు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మార్కెట్‌లో ధరలు పెరిగితే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాల సరఫరా చేయనున్నట్లు మంత్రి చెప్పారు ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ సరుకుల పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అనుకూలంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే నిత్యావసర వస్తువులను పంపిణీ చేయనున్న తరుణంలో, లబ్ధిదారుల సౌకర్యార్థం మరో ముందడుగు వేసింది. ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయనిలి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వారి ఇళ్ల వద్దకే సరుకులు అందించే ఏర్పాట్లు చేశారుమార్కెట్‌లో ధరలు పెరిగితే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాల సరఫరా ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ సరుకుల పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అనుకూలంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే నిత్యావసర వస్తువులను పంపిణీ చేయనున్న తరుణంలో, లబ్ధిదారుల సౌకర్యార్థం మరో ముందడుగు వేసింది. ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# ఏపీ ఎడ్ సెట్‌కి అనూహ్య స్పందన

**- వెబ్సైట్లో హాల్ టికెట్లు నేటి నుంచి డౌన్లోడ్ కు అవకాశం**

**- జూన్ 5న ఏపీ ఎడ్ సెట్ - ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య ఏవీవీఎస్ స్వామి.**

ఏ ఎన్ యు/పెదకాకాని మేజర్



రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏపీ ఎడ్ సెట్ 2025 కి అనూహ్య స్పందన లభించినట్లు ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య ఏవీవీఎస్ స్వామి తెలిపారు. గతముతో పోల్చుకుంటే సుమారుగా 65% మంది అభ్యర్థులు అదనంగా దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గత సంవత్సరం 2024లో జరిగిన ఎడ్ సెట్ తో పోల్చుకుంటే ఈ సంవత్సరం సుమారు 7వేల దరఖాస్తులు అదనంగా వచ్చాయని ఆయన వెల్లడిం చారు. మ్యాథ్స్ మెథడాలజీకి 5191 దరఖాస్తులు రాగా, ఫిజికల్ సైన్స్ మెథడాలజీకి 2045, బైలాజికల్ సైన్స్ మెథడాలజీకి 4323, సోషల్ స్టడీస్ మెథడాలజీకి 5418, ఇంగ్లీష్ మెథడాలజీకి 814 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఏపీ ఎడ్ సెట్ 2025కి 17791 దరఖాస్తులు వచ్చాయని కన్వీనర్ స్వామి తెలిపారు.

**నేటి నుంచి హాల్ టికెట్లు పొందవచ్చు...**

రాష్ట్రవ్యాప్తంగా బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీఈడీ) కోర్సులలో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను శుక్రవారం నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

**జూన్ 5న ఏపీ ఎడ్ సెట్**

వచ్చేనెల 5వ,తేదీన జరగనున్న పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 87 ఆన్లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా రూ. 10వేల అపరాధ రుసుముతో జూన్ 3వ,తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆచార్య ఏవీవీఎస్ స్వామి చెప్పారు.

## మహానాడులో పట్లవీడు టిడిపి నాయకులు..

వెల్దుర్తి, మేజర్ న్యూస్ :



కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, అప్పాపురంలో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు 2025 కార్యక్రమంలోని చివర రోజు అనగా గురువారం పట్లవీడు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడిపి కార్యకర్తలను, నాయకులను, అభిమానులను ఒకచోట చేర్చడం అద్భుతంగా ఉందని పట్ల వీడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు) అన్నారు. అదేవిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మాట్లాడిన తీరు అమోఘమని కొనియాడారు. అదేవిధంగా మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పరుగెత్తిస్తున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి పట్ల వీడు తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్లవీడు టిడిపి సీనియర్ నాయకుడు బోయన చిన్ని లింగయ్య, గంగన్నబోయిన కోటయ్య, షేక్ మహబూబ్ బాషా, బి.చిన్న కొండలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణే కార్డెన్ సెర్చ్ ధ్యేయం

**- గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ రవి కుమార్**



మంగళగిరి, మేజర్ న్యూస్:

నేరాల నియంత్రణే కార్డెన్ సెర్చ్ ధ్యేయమని గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ రవి కుమార్ అన్నారు. గురువారం నగరంలోని రత్నాల చెరువులో పోలీసులు కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రవి కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలను, ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. 120 మంది పోలీస్ సిబ్బంది సహకారంతో రత్నాల చెరువులో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని 85 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. రత్నాలచెరువు కాలనీలోని ఆయా ఆలయాల వద్ద పాఠశాలల వద్ద, వీధుల్లో యువత బహిరంగ మద్యపానం సేవించడం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రతిరోజు రాత్రి సమయంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేకత తనిఖీలు నిర్వహించి అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను మొబైల్ ప్రింటర్ స్కానర్స్ ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను అదుపు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ, మంగళగిరి పట్టణ సిఐ డి.వినోద్ కుమార్, రూరల్ సీఐ శ్రీనివాసరావు, తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు, మంగళగిరి రూరల్ ఎస్సై మహేష్, తాడేపల్లి ఎస్ఐలు ప్రతాప్, జె శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన మహానాడు..

**▶▶ ఆరు శాసనాలు ప్రగతికి సోపానాలు..**

**▶▶ మహానాడును విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు..**

**▶▶ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి..**



వెల్దుర్తి మేజర్ న్యూస్ :

కడప గడ్డపై పసుపు సైన్యం పండుగ మహానాడు వేదికపై ప్రవేశపెట్టిన ఆరు శాసనాలు కార్యకర్తల ప్రగతి సోపానాలు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఓ ప్రకటన ఆయన మాట్లాడుతూ కడప కేంద్రంగా మూడు రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన మహానాడు ఎంతో అద్భుతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఎటువంటి లోటు లేకుండా అన్నీ ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 కు పిలుపు నివ్వగా, ఆయన సంకల్పం సఫలీకృతం అయ్యేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల అభ్యున్నటికీ ఆరు శాసనాలను ప్రవేశపెట్టారని వివరించారు. మాచర్ల నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, కార్యక్రమాలను విజయ వంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కడప అమీన్‌పీర్ దర్గాను సందర్శించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, మేజర్ న్యూస్:

ప్రసిద్ధి గాంచిన కడప నగరంలోని అమీన్ పీర్(పెద్దదర్గా)ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సందర్శించారు. గురువారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, డీసీసీబీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అయనకు దర్గా నిర్వాహకులు ముస్లిం సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. దర్గా చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను వివరించారు. అనంతరం దర్గా సాంప్రదాయం పాటిస్తూ జీవీ ఆంజనేయులు, మక్కెనకు తలపాగా చుట్టి సత్కరించారు. అనంతరం పెద్ద దర్గాలోని హజరత్ పీరుల్లామాలిక్ సాహెబ్ మజార్‌ను దర్శించుకుని చాదర్ సమర్పించి దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పెద్దదర్గాను సందర్శించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అక్కడి ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణం తనను ఎంతో ఆకట్టుకుందన్నారు కడపలో తొలిసారి నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం కావడం పట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రం మొత్తం సుభిక్షంగా ఉండాలని, చంద్రబాబు సారథ్యంలో అన్నిప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధిక చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పవిత్ర స్థలం ఐక్యతకు, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని... రాష్ట్ర ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని ప్రార్థించా అన్నారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.



## ఘనంగా గోపిరెడ్డి సుబ్బాయమ్మ ఆరవ వర్ధంతి




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు గోపిరెడ్డి సుబ్బాయమ్మ గారి ఆరో వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రకాష్ నగర్ లోని ఆశ్రిత సీనియర్ సిటిజన్స్ హోమ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి యువసేన అధ్యక్షులు పంగులూరి విజయకుమార్ మాట్లాడుతూ... నరసరావుపేట రాజకీయాల్లో మహోన్నతమైన వ్యక్తి గౌరవనీయులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని సమాజానికి అందించిన గోపిరెడ్డి సుబ్బాయమ్మ కు ఘనంగా నివాళులు అర్పించడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. కుటుంబ ఉన్నతి కోసం కుమారుల భవిష్యత్తు కోసం ఎంతగానో శ్రమించిందని వారు అన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జ్ బూదాల కళ్యాణ్ వైయస్ఆర్ సీపీ నాయకులు తలారి బాలరాజు అమరారపు విజయ్ నవీన్ సురేష్ నేలటూరి సురేష్, బాబు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## లాలుపురం చెరువును పరిశీలించిన ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ డైరెక్టర్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామాన్ని గురువారం ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ డైరెక్టర్ వై.వీ. షణ్ముఖ్ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పుష్కరిణి కార్యక్రమంలో భాగంగా మంచినీటి చెరువు చుట్టు వాకింగ్ ట్రాక్, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివప్రసాద్, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ పిడి వి శంకర్, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కె శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని, సిబ్బంది, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పై శిక్షణ వర్క్ షాప్




**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఢిల్లీ ఫౌండేషన్ ఫర్ ఎంఎస్ఎంఈ క్లస్టర్, సింగపూర్ ఏషియా ఫౌండేషన్, రామచంద్రపురం త్రిపాఠి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సైబర్ సెక్యూరిటీ శిక్షణ వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ డీ వినోద్ కుమార్, జిల్లా స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ హాజరయ్యారు. శిక్షణ వర్క్ షాప్ లో స్వర్ణకారులు, చిన్న కుటీర పరిశ్రమల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులకు సైబర్ సెక్యూరిటీ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ వినోద్ కుమార్ మాట్లాడారు. సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాలపై విపరీతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. పోలీస్ శాఖ కూడా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇంటి దగ్గర నుండి డబ్బులు సంపాదించవచ్చు, ఆన్లైన్ ట్రేడింగ్ చేయమని వచ్చే లింకులను నమ్మవద్దన్నారు. ఆన్లైన్ లింకుల నుండి సాధ్యమైనంత వరకు తప్పించుకోవాలన్నారు. సైబర్ సెక్యూరిటీ పై శిక్షణ పొందుతున్న మీరు, సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మాట్లాడుతూ సైబర్ మోసాలకు ఎక్కువగా గురయ్యేది స్వర్ణకారులే అన్నారు. స్వర్ణకారులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చిన సంస్థల నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ పీ శ్రీనిబాబు, జిల్లా ట్రైనర్ కే రమేష్ బాబు, త్రిపాఠి సొసైటీ కార్యదర్శి కొప్పుశెట్టి త్రిపాఠి, కోశాధికారి పారేపల్లి నారాయణ రాహుల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జంజనం వరప్రసాద్, నగేష్, నారాయణ, ఆళ్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో శిక్షణ పొందుతున్న వారికి జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన సైబర్ నేరాలపై తెలియని ఏపీకే ఫైళ్లను ఎప్పుడు ఇన్స్టాల్ చేయవద్దు అనే నినాదంతో కూడిన సైబర్ సెక్యూరిటీ, 1930 టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన అవగాహన ప్లకార్డులను పంపిణీ చేశారు.

## తప్పి పోయిన చిన్నారి

**- తల్లి, దండ్రుల చెంతకు చేర్చిన సీఐ వినోద్ కుమార్**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** తప్పిపోయిన ఓ చిన్నారిని కేవలం గంట వ్యవధిలోనే చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు మంగళగిరి పట్టణ సీఐ డి వినోద్ కుమార్. నగరంలోని అజయ్ నగర్ కు చెందిన యర్రానుగులు తేజస్వి ఇంటి నుండి తప్పిపోయి బస్టాండ్ వద్ద ఏడుస్తూ, దర్శనమిచ్చింది. అదే సమయంలో అటుగా వెళుతున్న మంగళగిరి సీఐ వినోద్ కుమార్ చిన్నారి వద్దకు వెళ్లి వివరాలు అడిగారు. చిన్నారిని ఎత్తుకొని అజయ్ నగర్ లోని నివాసానికి వెళ్లి తండ్రి విజయ్ కు చిన్నారిని అప్పగించారు. చిన్నారి ఇంటి నుండి బయటకు వచ్చిన కేవలం గంట వ్యవధి లోనే సిఐ వినోద్ కుమార్ తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ సందర్భంగా వారు సీఐ వినోద్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సీతారాముల వారి వార్షికోత్సవం



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం, శ్రీరాంపురం తండాలో వేంచేసియున్న శ్రీ సీతారాముల వారి వార్షికోత్సవం గురువారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి వార్షికోత్సవంలో భాగంగా గ్రామ పెద్దలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులకు సీతారాములవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామస్తులు సుఖ సంతోషాలు, పాడిపంటలతో వర్ధిల్లాలని గ్రామ పెద్దలు ప్రార్థించారు. సీతారాముల వార్షికోత్సవంలో వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశవత్ మల్లయ్య నాయక్, గ్రామ నాయకులు పీలు నాయక్, భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## కొప్పురావూరులో ఘనంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొప్పురావూరు గ్రామంలో గురువారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సస్యరక్షణ శాస్త్రవేత్త సిహెచ్. అనిల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్లో చేపట్టవలసిన సస్యరక్షణ, సేద్య పద్ధతులు ప్రతి, మిరప రకాల ఎంపిక గూర్చి వివరించారు. ప్రస్తుత అధిక సాంద్రత పద్ధతిలో సాగు ద్వారా గులాబీ రంగు పురుగు లను నియంత్రొచ్చన్నారు. పండు ఈగ నివారణకు క్యూ లూర్ ఎర లను ఎకరాకు 6 చొప్పున పెట్టి తోటల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. నూతన పంటల సాగు గురించి తెలిపారు. వ్యవసాయాధికారిణి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు వాటి వల్ల కలిగే ప్రయోజనాల గూర్చి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలా సాంబశివరావు, వివిఏ భారతి, రైతులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డలో ఖరీఫ్ పై ప్రణాళిక

**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ బ్రహ్మణ కళ్యాణ మండపంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమమును కృషి విజ్ఞాన కేంద్రం, లాం, గుంటూరు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ముందస్తు ఖరీఫ్ ప్రణాళికలలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, భూసార పరీక్షలు, నూతన వంగడాల ఎంపిక పై అవగాహన, వివిధ పంట లలో సస్యరక్షణ చర్యలు మరియు పశు పోషణలో మెళకువలు మొదలగు వాటిపై రైతులకు శాస్త్రవేత్త లతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తరణ సంచాలకులు ఎస్.వి.వి.యు డా.బి శోభ మణి, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డా.యం.యుగంధర్ కుమార్, పి



సీ, కే.వి.కే, లాం, డా.యం గంగా దేవి, సీనియర్ శాస్త్రవేత్త, కేవీ కే లాం, రాజకుమారి, డిపియం- జెడ్.బి. ఎన్.ఫ్ గుంటూరు, ఐ సుబ్రహ్మణ్యం, మండలం వ్యవసాయ అధికారి, గుంటూరు, డా.వేంకటేశ్వర్లు, శాస్త్రవేత్త, గ్రామ మాజీ ఉప సర్పంచ్, అభ్యుదయ రైతు వంగా నవీన్ రెడ్డి, రైతులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జి.ఎస్.టి తో వేగంగా ఆర్థికాభివృద్ధి

## - సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్**

వస్తు సేవల పన్ను తో దేశం వేగంగా ఆర్థికంగా ముందుకు వెళు తుందని, పన్ను వ్యవస్థ పూర్తిగా చక్కబడిందని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్ అన్నారు. గురువారం గుంటూరు కన్నవారితోటలోని జీఎస్టీ భవన్ లో ప్రీ జీఎస్టీ డే వేడుక జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సుజిత్ మల్లిక్ మాట్లాడుతూ..జీఎస్టీ తో పన్నులను అంగీకరించే సమాజం ఏర్పడిందన్నారు. పన్ను చట్టాల్లో పారదర్శకత పెరగటమే కాకుండా, పన్ను అధికారులకు, పన్ను చెల్లింపుదారుల మధ్య స్నేహభావం ఏర్పడిందన్నారు.ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం, పన్ను చెల్లింపులు పెంచడం వంటి అంశాలలో జీఎస్టీ ప్రాధాన్యతను కమిషనర్ ప్రస్తావించారు. జీఎస్టీ విజయ వంతంగా అమలు కావడంలో పరిశ్రమ భాగస్వాముల సహకారాన్ని ఆయన అభినందించారు. జీఎస్టీ అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మినారా యణ మాట్లాడుతూ..జీఎస్టీ ప్రయాణాన్ని గుర్తు చేసే ఒక ముఖ్యమైన కార్యక్రమంగా ఈ వేడుక నిర్వహిస్తున్నామన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు భాస్కరరావు మాట్లాడుతూ..జీఎస్టీ ప్రారం భంలో తెలియక చాలా మంది వ్యాపారులు తమ రిటర్న్ లో తప్పుడు వివరాలు నమోదు చేశారని, ఇప్పుడు జీఎస్టీ ఆడిట్ లో అవన్నీ పట్టుబడుతున్నాయన్నారు. అవి కావాలని చేసిన తప్పులు కావన్నారు. నేషనల్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు మాట్లాడుతూ.. ప్రాణ రక్షణ కొరకు వాడే మందులపై జీఎస్టీ ని




తక్షణమే తీసెయ్యాలన్నారు. చేనేత మగ్గాలపై విధించే ఐదు శాతం పన్ను ను కూడా రద్దు చేయాలన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..జీఎస్టీ పై వ్యాపా రుల ఇబ్బందులను ప్రతి మూడు నెలలకొకసారి అధికారులు రివ్యూ చేయాలన్నారు. ఇండియన్ టెక్స్ టైల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ..జీఎస్టీ రేట్లలో రెండు స్లాబులే వుండాలని సూచించారు. ఇంకా పలువురు పరిశ్రమ ప్రతినిధులు జీఎస్టీ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనుభ వాలు వెల్లడిస్తూ, మెరుగుదలకు సూచనలు చేసారు. అనంతరం కమిషనర్ సుజిత్ మల్లిక్‌ను ట్రేడ్ వర్గాలు వారు ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు ఎం.నాగ రాజు, బి.రవికుమార్, వి.వెంకటేశ్వరరావు, మనోజ్ కుమార్, దాసు, రాయలు,ఆనందరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన యరపతినేని

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకి గురజాల శాసనసభ్యులు యరపతి నేని శ్రీనివాసరావు గురు వారం హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇది పార్టీ శ్రేణులు, ప్రజలు ఆయనపై ఉంచిన అపార నమ్మకానికి ప్రతీక. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిస్తున్న అంకితభావంతో పార్టీ ఇంకా బలోపేతమవుతూ, ప్రజలకు మరింత సేవలు అందించాలని యర పతినేని ఆకాంక్షించారు. ఈ గౌరవాన్ని తెలుగుదేశం పార్టీ మరో సారి కల్పించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

గుంటూరు నగర శివారు ఏటుకూరు బైపాస్ రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం అర్ధరాత్రి ఇతను ప్రత్తిపాడు వైపు నుంచి బైక్ పై గుంటూరు వస్తున్నాడు. ఏటుకూరు గ్రామం దాటిన వెంటనే బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. అనంతరం 108 వాహన సిబ్బంది క్షతగాత్రున్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం అతను కోమాలో ఉన్నాడు. అతని ఆచూకీ తెలిసినవాళ్ళు నల్లపాడు సీఐ 86888 31376, పోలీస్ స్టేషన్ 7382926727 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.




బైక్ నంబర్

## పేద ప్రజల కోసం నిరంతర పోరాటాలు చేసే పార్టీ సిపిఐ

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్

**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్:** పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. గురువారం పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో గల ఎస్ టి యు భవన్ లో సిపిఐ పిడుగురాళ్ల మండలం మహాసభ షేక్ హసన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యల మీద పోరాడేది సిపిఐ పార్టీ అని, అర్హులైన పేదలకు మూడు సెంట్లు నివేశ స్థలాలు ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను త్వరగా అమలుపరచాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతంలో రైతుల వద్ద నుండి పొలాలు తీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీలు కడదామని ఇంతవరకు నిర్మించలేదన్నారు. వెంటనే సిమెంట్ ఫ్యాక్టరీలు నిర్మించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తోపాటు ఏ టి యు సి జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు,




అక్కినపల్లి బాలయ్య, షేక్ కరిముల్లా, గంగాధర్ పాల్గొన్నారు.

సిపిఐ పిడుగురాళ్ల మండల కార్యదర్శిగా అక్కినపల్లి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిడుగురాళ్ల మండల మహాసభ సందర్భంగా, సిపిఐ పిడుగురాళ్ల మండల కార్యదర్శిగా అక్కినపల్లి బాలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 13 మంది కమిటీ సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా షేక్ హసన్, గంగాధర్ ఆలకుంట శ్రీను, రవి, చల్లా గురువారెడ్డి, గొట్టిముక్కల రాజు, కరిముల్లా, వల్లెపు యల్లారావు, షేక్ సైదా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు, గంగాధర్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు




**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

ఈరోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా రోడ్డు భద్రత కమిటీలో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గతంలో కన్నా అధికంగా జరుగుతున్న కారణంగా వాటిని నివారించడానికి జిల్లా కలెక్టర్ రవాణా శాఖ, పోలీస్ శాఖ వారిని జాయింట్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించమని ఆదేశాలు జారీ చేయడం జరిగినది.ఈ ఆదేశాల మేరకు తేది ఆర్టీసీ, పోలీస్ శాఖ మరియు రవాణా శాఖ అధికారులు రావిపాడు రోడ్డు, వినుకొండ రోడ్డు మరియు గుంటూరు రోడ్డు నుండి వెళ్లే రహదారిలో తనిఖీలు నిర్వహించడం జరిగినది.ఈ తనిఖీలలో భాగంగా పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న వాహనములపై కేసులు నమోదు చేయడం జరిగినది. ఈ తనిఖీలలో ఆటో రిక్షాలు వాహనములపై తనిఖీలు నిర్వహించి 33 వాహనాలపై కేసు నమోదు చేసి అందులో 7 వాహన ములను సీజ్ చేయడం జరిగినది, .2,20,000/-, అపరాధ రుసుము సేకరించడమైనది.ఈ తనిఖీలలో నరసరావుపేట డిపో మేనేజర్ శ్రీ బి శ్రీనివాసరావు , రవాణా శాఖ వారి తరపునుంచి మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీ ఎన్ శివ నాగేశ్వరావు , పోలీస్ శాఖ తరపునుంచి ఎస్సై కిషోర్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని దీనివల్ల రోడ్లపై జరిగే ప్రమాదాలను నిర్మూలించవచ్చని తెలియపరచడమైనది.

## పెన్షన్ పంపిణీలో మార్పు..

**- ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ**

**- మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**



పింఛన్ తీసుకునే వారికి శుభవార్త. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఇవ్వనుంది. జూన్ 1న ఆదివారం కావటంతో మే 31న ఉదయం 7 గంటలకే సచివాలయ సిబ్బంది. పిడుగు రాళ్లలోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పింఛన్ల పంపిణీలో కీలకమైన మార్పులు చేసిన సంగతి తెలిసిందే. అప్పటివరకు ఇంటింటా వాళ్ళ పేర్లున పింఛన్లు అందజేసే వారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సిబ్బందికి ఆ బాధ్యతను అప్పగించారు. దాదాపు 11 నెలల పాటు ఈ ప్రక్రియ సహజ%శీ%గా పూర్తి చేయగలిగింది ప్రభుత్వం. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ల పంపిణీలు సమూల మార్పులు జరిగాయి.అప్పటివరకు ఇస్తున్న రెండు వేల పింఛన్ వైసీపీ ప్రభుత్వ%శీ% అంచెల అంచెలగా రూ.3000 చేసింది. ఆ మొత్తాన్ని నాలుగువేలకు పెంచిన ఘనత కోటమిదే. మూడు నెలల బకాయి తో పాటు అందించింది కూడా.ఒకరోజు ముందుగానే సాధారణంగా పింఛన్ల పంపిణీ అనేది ప్రతినెల 1వ తేదీన జరుగుతూ వస్తోంది. ఒకవేళ సెలవు రోజులు, పండుగలు వస్తే ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తుంది ప్రభుత్వం. ఈసారి ఒకటో తేదీ ఆదివారం సెలవు కావటంతో.. ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయనున్నారు. జూన్ 1న ఆదివారం కావడంతో సెలవు దినం. అందుకే ఒకరోజు ముందుగా అంటే మే 31న పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కమిషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. మే 31న ఉదయం ఏడు గంటలకి సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు ఇస్తారు. లబ్ధిదారులు సచివాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఒకవేళ మే 31న డబ్బులు తీసుకో లేకపోతే జూన్ రెండవ తేదీన శశివాలయం వద్దకు వెళ్లి.. మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు పింఛన్ తీసుకోవచ్చు అని తెలిపారు.

# ఎన్ సీ సీ శిబిరంలో విద్యార్థులకు ఆయుధాల శిక్షణ

**గుంటూరు, మేజర్ న్యూస్:**
సమాజానికి సేవ చేసే శక్తివంతమైన యువతను సన్నద్ధం చేసేందుకుఎన్ సీ సీ ప్రత్యేక శిక్షణా శిబిరం దోహదపడుతుందని లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్. సుదర్శన్ పేర్కొన్నారు. స్థానిక గుంటూరు చోడవరం లోని ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో 10 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ -1 శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధ, గురువారం రెండు రోజుల పాటు ఎన్.సి. సి క్యాడేట్లకు ఆయుధాల వినియోగంపై ప్రత్యేక శిక్షణను అందించారు. ఈ శిక్షణలో విద్యార్థులు భద్రతా నియ మావళి, ఆయుధాల ఉపయోగ విధానాలు, లక్ష్య సాధన నైపుణ్యం ఆధునిక కాలంలో ఆయుధాల ప్రాధాన్యత వంటి అంశాలను నేర్చు కున్నారు. శిక్షణలో భాగంగా అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు వారి ముందున్న లక్ష్యాలు ఛేదించి ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న లీగల్ అడ్వైజర్ అనురాధ మాట్లాడుతూ... ఇటువంటి శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థులకు దేశ భద్రత, చట్టబద్ధత, సామాజిక



బాధ్యత, తదితర అంశాలపై అవగాహ నను కల్పించుకుంటూ, దేశ సేవకులుగా సమాజంలో ఉత్తమ పౌరులుగా కొనియాడ బడతారని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలతోపాటు దేశభక్తి గుణం మరింత బలోపేతమవుతుందని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. పేర్కొన్నారు. ఈ తరహా శిక్షణలు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుతో పాటు, భద్రతపరమైన అవగాహనను పెంచుతాయని, భవిష్యత్తులో దేశ రక్షణ రంగంలో చేరే వారికి ఇది గొప్ప అడుగు అని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్, ఏవో.ఎన్.వి.శ్రీనివాసరావు, డిప్యూటీ క్యాంప్ కమాం డెంట్ మేజర్ అవినాశి పట్వాల్, క్యాంపు సీనియర్ జె సి ఓ ఇమాం సాహెబ్ షేక్, క్యాంపు ట్రైనింగ్ జె సి ఓ ఆర్.ఎస్ రాజు, క్యాంపు సూపరింటెండెంట్ కొల్లా రాజశేఖర బాబు, కళాశాల ఎన్ సీ సీ అ ధికారులు డా. తారాచంద్, డా. ఉషా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు మూడు రోజులు భారీ వర్షాలు

## ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాం : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**నగర పాలక సంస్థ, గుంటూరు, మేజర్ న్యూస్:**
రాబోవు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు నగరంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని, ప్రజలు తమ ప్రాంతాల్లో వర్షాల వలన తలెత్తే సమస్యలు తెలపడానికి జిఎంసి కాల్ సెంటర్ (08632345103) 24 పని చేసేలా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం వలన ప్రజలకు ఏ సమస్య తలెత్తకుండా జిఎంసి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు, చెట్లు విరిగి ట్రాఫిక్ కి అడ్డుగా ఉన్నా, వర్షం నీరు నిలిచినా తక్షణం జిఎంసి కాల్ సెంటర్ 08632345103 నంబర్లకు కాల్ చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. విరిగిన చెట్లను తొలగించడానికి ఉద్యానవన సిబ్బందిని అందుబాటులో ఉంచి, కాల్ సెంటర్ నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణం హాజరు కావాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం వలన త్రాగునీటి



సరఫరాకి సమస్య లేకుండా ముందస్తుగా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవడం, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు. మెయిన్ డ్రైన్లలోకి చిన్న డ్రైన్లు కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్ ల వద్ద వ్యర్థాలను ప్రజారోగ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షణ చేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. నగరంలో పలు ప్రాంతాల్లో హోర్డింగ్స్ విరిగి, బ్యానర్లు గాలికి ఎగురుతున్నాయని, ఆయా హోర్డింగ్ లను తక్షణం తొలగించాలని సిటీ ప్లానర్ ని ఆదేశించారు.

# మార్వెల్ మినిస్ట్రీస్ పరిశుద్ధ సమాజ కూడికలకు ఈరోజుతో ప్రశాంతంగా ముగిశాయి

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**
గుంటూరు తాటి రెడ్డి పాలెం మెయిన్ రోడ్ లో జరిగిన మార్వెల్ మినిస్ట్రీస్ పరిశుద్ధ సమాజ కూడికలు, బ్రదర్ ఏ ప్రసన్న ఆధ్వర్యంలో మే 27 నుంచి 29 వరకు మూడు రోజుల నుంచి జరుగుతున్న కూడికలు ఘనంగా జరిగాయని బ్రదర్ ప్రసన్న మాట్లాడారు.

ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో మంచి వాక్యాలు సందేశమును అందించామని అని అన్నారు పరిశుద్ధ సమాజ కూడికకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఈ కూడికలకు వచ్చిన వారి కుటుంబాల వారందరికీ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఉండాలని ఉండాలని కోరారు.



# నరసరావుపేటలో మాజీ మంత్రి


## ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**
పల్నాడు జిల్లా నరసరావుపేట చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,( మాజీ మంత్రి) పత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు సందర్భంగా నరసరావుపేట పదో వార్డులో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆశీస్సులతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను వార్డు పెద్దలు పూదోట రాయన్న పూదోట పెద్ద రాజు, మరియు పూదోట రాజా వంశి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు వైస్ ప్రెసిడెంట్ తులసి, శివ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వారు పత్తిపాటి పుల్లారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# అంగరంగ వైభవంగా శుభ గురు యోగేంద్ర స్వామి తిరుణాల

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్:**
వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో సబ్బగురు యోగేంద్ర స్వామి తిరుమల అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు



బుధవారం సాయంత్రం నుంచే స్వామి పావుకోళ్ల ఊరేగింపు జరిపి తిరునాళ్లను నాలుగు ప్రభలు రెండు పాట కచేరిలతో వెల్లటూరు విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా శుభ గురు యోగేంద్ర స్వామి తిరుణాల జరిగింది.

## మహిళా సమస్యలపై చర్చించిన శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాయపాటి శైలజ గురువారం ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ లోని మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఇరువురూ మహిళా కమిషన్‌కు సంబంధించిన విధి విధానాలపై చర్చించారు. ఈ సందర్భగా సూర్యకుమారి రాష్ట్రంలో పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు వారు పనిచేస్తున్న ప్రదేశంలో ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు, మొదలగు సమస్యల పట్ల స్పందించుటకు 'అంతర్గత ఫిర్యాదులు గురించి చర్చించారు. ఈ సందర్భంగాకమిటీ'లు ఏర్పాటు చేయాలని ఛైర్‌పర్సన్‌ని కోరారు. అదే విధంగా మహిళా కమిషన్ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక మొదలగు అంశాలపై చర్చించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గత మూడు రోజులపాటు కడప గడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో గురువారం ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ కలిసి పార్టీ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైన చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో తెదేపా పార్టీతో పాటు, రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా సాగి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.

# పల్నాడు జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ప్రణాళిక

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి
- 11 స్కీమ్స్‌పై అవగాహన సదస్సులు
- చెంచుగూడెంలలో మౌలిక సదుపాయాలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గిరిజనుల సంక్షేమం , అభివృద్ధి కోసం ప్రధాన జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా పలు చర్యలు చేపడుతోంది. ఈ పథకం ద్వారా, ప్రత్యేకంగా అత్యంత వెనుకబడిన గిరిజన సముదాయాల (పివిజిటి) కోసం మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు.పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి, మాచెర్ల, దుర్గి, కారంపూడి, బొల్లాపల్లి, రెంటచింతల మండలాల్లోని చెంచు గిరిజన సముదాయాలకు చెందిన 51 గూడెంలలో మొదటి విడతగా 9 శాఖల సమన్వయంతో 11 స్కీమ్‌లపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల ద్వారా గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, ప్రభుత్వానికి నివేదించి, వాటిని కల్పించే ప్రక్రియ జరుగుతోంది.



రెండో విడతలో, జిల్లాలోని నాన్-పివిటిజి మండలాల్లోని 31 చెంచు గూడెంలలో కూడా 11 రకాల మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది.అదేవిధంగా, గిరిజనుల అభివృద్ధి కోసం మరో పథకం ధర్తీ ఆదివాసీ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (డి ఏ -జేజి యు ఏ) కూడా అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద, దుర్గి, మాచెర్ల, అచ్చంపేట, దాచేపల్లి, బొల్లాపల్లి మండలాల్లోని 17 గిరిజన హాబిటేషన్లలో 17 శాఖల సమన్వయంతో 25 స్కీమ్‌లపై అవగాహన సదస్సులు నిర్వహించి, అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, డి ఎ- జేజి యుఏ పథకం కింద దుర్గి, మాచర్ల, అచ్చంపేట, దాచేపల్లి, బొల్లాపల్లి మండలాల్లో 2025 జూన్ 15 నుండి జూన్ 30 వరకు గిరిజన సంక్షేమ శాఖ మరియు సంబంధిత శాఖల సమన్వయంతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుల్లో గిరిజన ప్రజలు పాల్గొని, ఆధార్, బ్యాంకు ఖాతా, హెల్త్ కార్డు, గ్యాస్ కనెక్షన్, జాబ్ కార్డు, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్, అటవీ భూమి సమస్యలు, ఇండ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాల ద్వారా గిరిజన సముదాయాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు

- మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రబాబును కలిసిన నసీర్
- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీ మరింత పటిష్టవంతం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు తెలిపారు. కడపలో జరుగుతున్న మహానాడులో పాల్గొన్న ఆయన ఈ మేరకు గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీని క్రమశిక్షణతో, ఒక ఆశయంతో ముందుకు తీసుకెళుతున్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన రాజకీయ ప్రస్థానం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే సాగిందని తెలిపారు. 1990లో నారా చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణ ఫలితమే నేడు యువత ఉజ్వల భవితకు బాటలు వేసిందని చెప్పారు.



హైదరాబాద్ లో హైటెక్ సిటీ ఏర్పాటు చేస్తే అప్పటి ప్రతిపక్షాలు హేళన చేశాయని, కానీ ఇప్పుడు ఆ హైటెక్ సిటీ ప్రపంచానికే ఆదర్శంగా మారిందని తెలిపారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు విజనరీకి నిదర్శనమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి కానరాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని అలాంటి రాష్ట్రాన్ని మళ్లీ కేవలం 10 నెలల కాలంలోనే గాడిలో పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణాన్ని ఒక యజ్ఞంలా చేపట్టారని, ఇది భావితరాలకు ఒక శుభ సంకేతమని ఆయన కొనియాడారు. స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యసాధనలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అందరం భాగస్వాములమవుతామని పేర్కొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫ్రమ్... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |

| | | | |
|---|---|---|---|
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | ఆళ్ల వీరభద్రరావు(భద్రం)<br>గుంటూరు జిల్లా క్రైం రిపోర్టర్<br>సెల్ : 9848411984 | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ<br>చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 99493352147 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్<br>గుంటూరు సిటీ రిపోర్టర్<br>సెల్ : 8125309319 | పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | జి.బాలాజీ<br>తాడికొండ రిపోర్టర్<br>సెల్ : 9603424824 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 7396234032 | డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. | |